# గాంధీ మార్గమే సమాజానికి స్ఫూర్తి

**• ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి • నియోజకవర్గంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**

ఉప్పల్, అక్టోబర్ 2 : జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం ఉప్పల్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో గాంధీ జయంతి కార్యక్రమాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి హాజరై గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీమార్గమే సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నదన్నారు. అహింస, శాంతి, సత్యమే ధ్యేయంగా గాంధీజీ పనిచేశారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాల సాధనకు నేటి సమాజం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు. అదేవిధంగా నాచారంలో కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్, చిలుకానగర్‌లో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, అధికారులు

### కాప్రాలో..

కాప్రా : మహాత్మాగాంధీ జయంతి వేడుకలను కాప్రాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జీహెచ్ఎంసీ కాప్రాసర్కిల్ కార్యాలయ ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మాజీ కార్పొరేటర్లు కొత్తరామారావు, పావనీ మణిపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి, సీపీఎం నాయకులు యాదగిరిరావుతో పాటు వివిధపార్టీల నాయకులు వేర్వేరుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేశారు.

### స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో..

మహాత్మాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 'మతోన్మాదం దేశానికి అరిష్టం' అనే అంశంపై కాప్రా సర్కిల్ కార్యాలయం ఆవరణలో 'చర్చ-నివాళి' కార్యక్రమం నిర్వహించారు. వెంకటసుబ్బయ్య, గగన్‌కుమార్, పీఎస్ఎన్ మూర్తి, కోమటి రవి, యాదగిరిరావు ప్రసంగించారు. శివన్నారాయణ, శివరామకృష్ణ, కేసీఆర్ దాస్, పీబీ చారి, వెంకటేశ్వరరావు, దుర్గాచారి,జయరాజ్, లీలావతి, ప్రవీణ, దువా, శారద, ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

### గాంధీనగర్‌లో....


కాప్రా డివిజన్ గాంధీనగర్‌లో మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.మహేశ్, యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సత్యనారాయణ, మొగులయ్య, రాంచందర్, బాలకృష్ణ, అశోక్, హరి, డీ.మహేశ్, నితిన్, సంతోష్ పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో...

మల్లాపూర్ : మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం చర్లపల్లి డివిజన్ సోనియాగాంధీనగర్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### చర్లపల్లి కారాగారంలో..

గాంధీ జయంతిని పురస్కరించుకొని చర్లపల్లి కేంద్ర కారాగారంలో సోమవారం ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా జడ్జి ఎస్. శశిధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఖైదీలు నివసించే పరిసరాలను సందర్శించి ఖైదీలకు ఇచ్చే ఆహార పదార్థాలను పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ మధుసూధన్, డాక్టర్ పట్టాభిరాం, కేంద్ర కారాగారం పర్యవేక్షణాధికారి సంతోష్‌కుమార్ రాయ్, ఎం.కృష్ణమూర్తి, శశికాంత్, జైలర్లు, డిప్యూటీ జైలర్లు, కారాగార సిబ్బంది, వైద్యాధికారులు పాల్గొన్నారు. అనంతరం అమ్మ ఫౌండేషన్ శ్రీధర్ కళాబృందం తమ సాంస్కృతిక కార్యక్రమాలతో ఖైదీలను ఉత్తేజపరిచారు.



చర్లపల్లి కారాగారంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా జడ్జి ఎస్. శశిధర్‌రెడ్డి



సోనియాగాంధీనగర్‌లో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, పాల్గొన్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



ఓల్డ్ మల్లాపూర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ ఫేజ్-1 ప్రధాన కూడలి వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ ప్రభుదాస్, ఆర్యవైశ్యసంఘం ప్రతినిధులు



నాచారంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

## జర్నలిస్టుల ర్యాలీ.. మహాత్ముడికి వినతిపత్రం

కాప్రా/చర్లపల్లి, అక్టోబర్ 2: గాంధీ జయంతిని పురస్కరించుకొని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలో భాగంగా మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ జర్నలిస్టులు ఈసీఐఎల్ చౌరస్తా నుంచి కాప్రా సర్కిల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మేడ్చల్ జిల్లా టీయుడబ్లుజే(ఐజేయూ) ప్రధాన కార్యదర్శి వెంకట్రామ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అక్రిడిటెడ్ జర్నలిస్టులకు రైల్వేపాసులను పునరుద్ధరించాలని, ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాలను కోరారు. అనంతరం కాప్రా సర్కిల్ కార్యాలయ ఆవరణలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఉప్పల్, కాప్రా సర్కిళ్ల పరిధిలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బంది సేవలు అభినందనీయం

ఉప్పల్, అక్టోబర్ 2 : ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ఆయుష్మాన్‌భవ వార్డుసభ సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ బన్నాల గీతా హాజరై మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అదేవిధంగా ఆయుష్మాన్‌కార్డుల ఉపయోగాలను వివరించారు. అనంతరం వైద్య సిబ్బంది బీపీ, షుగర్, తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ సూపర్‌వైజర్ బోగ ప్రకాశ్, సిబ్బంది సిగ్మతుల్లా, ప్రమీల,లక్ష్మి, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, నేతలు బన్నాల ప్రవీణ్, కొండల్‌రెడ్డి, జగన్, నారాయణరెడ్డి, రామానుజన్, శ్రీనివాస్, బాలు, శ్యామ్ పాల్గొన్నారు.



మహిళకు మందులను అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**• ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

రామంతాపూర్, అక్టోబర్ 2 : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో ఆయుష్మాన్ భవ గ్రామ వార్డు సభకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అంటువ్యాధులు, మలేరియా,డెంగ్యూ వంటి సీజనల్ జ్వరాలు రాకుండా ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల ప్రయోజనాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణీ వెంకట్‌రావు, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ సూపర్‌వైజర్ భోగ ప్రకాశ్, గొంగడయ్య, ఆశా కార్యకర్తలు, బీఆర్‌ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్, రవీందర్‌రెడ్డి, ముస్తాక్, శివ, మహేశ్, నవీన్‌రెడ్డి, రాజు, భాను తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ భవనం తరలింపును నిలిపివేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఉప్పల్, అక్టోబర్ 2 : ఉప్పల్‌లోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రైవేట్ భవనంలోకి తరలించడాన్ని నిలిపివేయాలని, ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నూతన భవనం నిర్మించేలా చూడాలని కోరుతూ సోమవారం పలువురు ఉప్పల్‌వాసులు, కాలనీవాసులు ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిశారు. ఈ మేరకు హబ్సిగూడలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉప్పల్‌లోని సబ్‌రిజిస్ట్రార్ భవనం తరలించడం సరికాదని, నూతన భవనం నిర్మించేవరకు ప్రస్తుతం ఉన్న చోటనే ఉంచాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కృష్ణమాచారి, రామకృష్ణ, మల్లేశం, రవీందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నగర మాజీ మేయర్‌కు లడ్డూ అందజేత

రామంతాపూర్, అక్టోబర్ 2: నవరాత్రులు గణనాథుడికి విశేష పూజలు చేసిన లడ్డూను హబ్సీగూడ డివిజన్ వెంకట్‌రెడ్డి నగర్‌కు చెందిన గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు వేలం పెట్టారు. నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అభిమానులు వేలంలో లడ్డూను దక్కించుకొని సోమవారం ఆయనకు అందజేశారు. బొంతు రాంమోహన్ చేసే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని గణనాథుడిని వేడుకున్నట్లు వారు పేర్కొన్నారు. భానుప్రకాశ్, సీహెచ్ సుబ్బారావు, శ్రీకాంత్, మురళియాదవ్, సంపత్,శీను,చింతు పాల్గొన్నారు.



నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌కు లడ్డూ అందజేస్తున్న అభిమాని

## భవన నిర్మాణానికి సహకరించాలని మాల సంఘం ప్రతినిధుల వినతి



కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాల సంఘం ప్రతినిధులు

ఉప్పల్, అక్టోబర్ 2 : మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అల్లిబిల్లి మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌ను ఆ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మాల సంక్షేమ సంఘం భవన నిర్మాణం, వసతులకు చేయూత అందించాలని కోరారు. భవన నిర్మాణం కోసం తనవంతు తోడ్పాటు అందిస్తామని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బెజ్జం రవికుమార్, కొండ్ర రాములు, పురుషోత్తం, కృష్ణ, రామచందర్, పోచయ్య, రాంనర్సయ్య, రామకృష్ణ, దామోదర్, రాజయ్య, కనకరాజు, హరీశ్, శ్రీనివాస్, సాయికిరణ్ పాల్గొన్నారు.